

నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

రాంరెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే పల్లా నివాళి

బచ్చన్నపేట, అక్టోబర్ 13 : మండలంలోని కొడవటూరు మాజీ సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు మహేశ్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు. రాంరెడ్డి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి, నాయకులు బీరప్ప, సిద్దులు, నరేందర్‌రెడ్డి, చంద్రమౌళి, బీఆర్ఎస్ నాయకులు పూర్ణచందర్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, సిద్ధిలింగం, విజయ్, ఆజీం, నర్సిరెడ్డి, ఆజాం, బావండ్ల కృష్ణంరాజు, శ్రీధర్, కర్ణాకర్, శేఖర్‌రెడ్డి, సిద్ధారెడ్డి, మధు, ఐలయ్య, కిష్టయ్య, నాగయ్య, రాజనర్సు, మహేందర్‌రెడ్డి, మధుప్రసాద్, స్వామి పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో పృథ్వీరాజ్ ప్రతిభ

తాళ్లపల్లి పృథ్వీరాజ్

రఘునాథపల్లి, అక్టోబర్ 13: మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన తాళ్లపల్లి పృథ్వీరాజ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. దీనికి సంబంధించిన వివరాలను పీఈటీ సత్రం హరి ఆదివారం తెలిపారు. రంగారెడ్డి జిల్లా తొర్రూరులో ఈనెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించిన 53వ పురుషుల సీనియర్స్ హ్యాండ్‌బాల్ అంతర్ జిల్లా పోటీల్లో వరంగల్ జట్టు నుంచి పృథ్వీరాజ్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడని ఆయన పేర్కొన్నారు. పృథ్వీరాజ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

అంతర్జాతీయ నృత్యోత్సవాలకు ఒగ్గు రవి

లింగాలఘనపురం, అక్టోబర్ 13 : ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ నృత్యోత్సవాలకుగాను మండలంలోని మాణిక్యపురానికి చెందిన ప్రముఖ ఒగ్గు కళాకారుడు ఒగ్గు రవికి ఆహ్వానం అందింది. ఈ నెల 15 నుంచి 21 వరకు ఢిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నృత్యోత్సవంలో ప్యానల్ ప్రెసెంటర్‌గా పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ మేరకు ఈనెల 14న ఢిల్లీకి ఒగ్గురవి బయలుదేరనున్నారు. 21వ తేదీన జరిగే 4, 5వ సెషన్స్‌లో నిర్మాణాత్మక సమాలోచన జరిపి అకాడమీకి రవి విలువైన రిపోర్టు ఇచ్చే అవకాశం ఉంది.

అలయ్ బలయ్‌లో గడ్డం సమ్మయ్యకు సన్మానం

గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి

దేవరుప్పుల, అక్టోబర్ 13: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతృత్వంలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను సన్మానించారు. నిర్వహణ కమిటీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి నేతృత్వంలో సమ్మయ్యను సత్కరించి చిందు యక్షగాన కళాకారుడిగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూన్సీరెడ్డిని పరామర్శించిన గడ్డం సమ్మయ్య

తొర్రూరులో ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల రూన్సీరెడ్డిని చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య హైదరాబాద్‌లో పరామర్శించారు. ఆయన వెంట కళాకారుడు హిమగిరి తదితరులు ఉన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

లింగాలఘనపురం, అక్టోబర్ 13 : వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. యాదాద్రి భువనగిరి జిల్లా తేరాలకు చెందిన ఊర దేవీన్(దయాకర్) (32) జనగామ నుంచి శనివారం రాత్రి తేరాలకు బైక్‌పై వెళ్తుండగా కళ్లెం సమీపంలో పడిపోయి మృతి చెందాడు. మరోవైపు కరీంనగర్‌కు చెందిన రవీందర్‌రెడ్డి (28) నల్లగొండ నుంచి కారులో సుల్తానాబాద్‌కు వెళ్తున్నాడు. కారు అదుపు తప్పి వడ్డిచర్ల వద్ద బోల్తాపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-000

CHANGE OF NAME

★ I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN
NTK-325721

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED HOSPITAL STAFF

★ PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

SHUTTERS FOR SALE

★ హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర|| సెల్: 8686778662.
NTW-326423

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

జనగామలో దహనమవుతున్న రావణ ప్రతిమ

బతుకమ్మకుంటలో జరిగిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా

దేవరుప్పులలో జరిగిన జమ్మిపూజలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య

వైభవంగా విజయదశమి

• జిల్లాలో ఘనంగా దసరా వేడుకలు • బతుకమ్మకుంటలో రావణవధ • హాజరైన ఎమ్మెల్యే పల్లా

ఆలింపూర్‌లో పాలపిట్టను చూసేందుకు వెళ్తున్న స్థానికులు

సిద్దెంకిలో జమ్మిపూజకు వెళ్తున్న గ్రామస్తులు

పాలకుర్తిలో జరిగిన దసరా వేడుకల్లో స్థానికులు

జనగామ, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) : దసరా వేడుకలను జిల్లాలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం జనగామ పట్టణంలో విజయదశమి, శమిపూజ, ఆయుధ పూజను కొనసాగించారు. బాణాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం సహా పట్టణంలోని పలు ఆలయాలు, వివిధ గ్రామాల శివారు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జమ్మిచెట్ల వద్ద పూజలు చేశారు. పాలపిట్ట దర్శనం అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుని..అలైబలై తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీనగరేశ్వర శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అప్పయ్యశాస్త్రి, కృష్ణమాచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో శమీ పూజ నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవాలయ ట్రస్ట్ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, ప్రధాన కార్యదర్శి బుద్ధ రమేశ్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ట్రస్టు సభ్యులు పజ్జూరి జయహరి, పోకల లింగయ్య, బిజ్జాల నవీన్, పుల్లూరు శ్రీనివాసులు, జైన ర మేశ్ పాల్గొన్నారు. పాత బీట్ బజార్‌లో రావణాసుర వధ నిర్వహించారు.

కన్నుల పండువగా రావణవధ..

జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంట వద్ద దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రావణవధ వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్, తాళ్ల సురేశ్‌రెడ్డి, రాంచందర్, కర్రె శ్రీనివాస్, బొట్ల శ్రీనివాస్, బండ పద్మ, పేర్ని స్వరూప, వాంకుడోత్ అనిత, మల్లిగారి చంద్రకళ ఉడుగుల శ్రీలత, సుమలత, జూకంటి లక్ష్మి, గుర్రం భూలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, మసియోద్దీన్, సేవెల్లి సంపత్, గుర్రం నాగరాజు, జైన రమేశ్, బిజ్జాల నవీన్, రావెల రవి, ఉడుగుల నర్సింహులు, ఉల్లెంగుల నర్సింగ్, తిప్పారపు విజయ్, ఉల్లెంగుల సందీప్, దేవునూరి సతీశ్, కాంగ్రెస్ నాయకులు మెడే శ్రీనివాస్, బీజేపీ నాయకుడు సత్యం, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాలొన్నారు. తొలుత దుర్గామాతను దర్శించుకొని జమ్మి చెట్టువద్ద నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. రావణ వధ వేడుకను వేలాదిగా ప్రజలు తిలకించారు.

జిల్లాలో ఘనంగా విజయదశమి వేడుకలు

జనగామ చౌరస్తా/నర్మెట/బచ్చన్నపేట/రఘునాథపల్లి/దేవరుప్పుల/జఫర్‌గఢ్/పాలకుర్తి/కొడకండ్ల/చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్/జనగామరూరల్, అక్టోబర్ 13 : విజయ దశమిని పురస్కరించుకొని శనివారం జనగామ అర్బన్ పీఎస్‌లో ఆయుధ పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాతతోపాటు ఆయుధాలు, వాహనాలకు వెస్ట్‌జోన్ డీసీపీ రాజ మహేంద్రనాయక్ పూజలు నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయ దశమి పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం స్వీట్లు, జమ్మి పత్రాలు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసీపీ పార్థసారథి, అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సైలు రాజన్ బాబు, చెన్నకేశవులు, రాజేశ్ కుమార్, మాచర్ల శ్వేత, ఏఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. నర్మెట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలను నిర్వహించారు. గ్రామ కార్యదర్శులు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించి ఆయుధ పూజ చేశారు. జమ్మి ఆకును ఒకరికొకరు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాలపిట్టను చూ సేందుకు ప్రజలు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లారు. బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో శనివరం దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాలపిట్ట దర్శనం కోసం ఊరి శివారుకు వెళ్లారు. గ్రామాల్లో జమ్మి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, మసూద్, సతీశ్‌రెడ్డి, ఖలీల్, రవీందర్‌రెడ్డి, సునీతా రాజుగౌడ్, కోనేటి స్వామి, సుశీల బందారం. భవాని శశిధర్ రెడ్డి, మ ల్లేశం, వేణుగోపాల్, నర్సిరెడ్డి, లలిత, సక్కుబాయి, అరుణ, కనుకయ్య, పరమేశ్, ఆయా పార్టీల నేతలు పాల్గొన్నారు. రఘునాథపల్లి మండ కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామ దేవతకు మేకలు, గొర్రెలను బలివ్వగా, మరికొన్ని గ్రామాల్లో సోరకాయలను బలిచ్చారు. పిల్లల నుంచి పెద్దల వరకు పొలాల్లోకి వెళ్లి పాలపిట్టను తిలకించి జమ్మి చెట్టుకు పూజలు చేశారు. దేవరుప్పులలో రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహించిన దసరా వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని పూజలు చేశారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు ఈదునూరి రామచంద్రారెడ్డి నేతృత్వంలో నిర్వహించిన వేడుకల్లో మర్రి పట్టాభిరాంరెడ్డి, కాసారపు ధర్మారెడ్డి, ఈదునూరి నర్సింహారెడ్డి, నడిదె చల్మారెడ్డి, నడిదె వెంకట్‌రెడ్డి, ఈదునూరి సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, ఏల సుందర్, చింత రవి, జోగు సోమనర్సయ్య, వంగ అర్జున్ తదితరులు పాల్గొన్నారు. స్థాని క పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సృజన్ కుమార్ ఆధ్వర్యంలో దుర్గామాతతోపాటు ఆయుధ పూజ నిర్వహించారు. పురోహితుడు ఉ ప్పల రమేశ్ శర్మ నేతృత్వంలో జరిగిన పూజలో హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుళ్లు యాకేశ్, అశోక్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్ పాల్గొన్నారు జఫర్‌గఢ్ మండలంలోని ఆయా గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జమ్మి చెట్టు వద్దవెళ్లి పూజలు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రామ్‌చరణ్ ఆధ్వర్యంలో పురోహితుడు వెంకటాచార్యులు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు రాజమౌళి, వెంకటనారాయణ పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామస్తులంతా ఓంకారేశ్వర ఆలయం వరకు వెళ్లగా జమ్మి చెట్టు వద్ద అర్చకులు గంగు రఘుశర్మ, గంగు దీపక్‌శర్మ పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకు తీసుకెళ్లి పెద్దల ఆశీర్వచనం తీసుకున్నారు. మరోవైపు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు సాయిప్రసాన్నకుమార్, లింగారెడ్డి ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరిగాని కుమార్‌స్వామిగౌడ్, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, యాకాంతరావు, కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, ఆకుల నాగరాజు , దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కమ్మగాని నాగన్న పాల్గొన్నారు. కొడకండ్ల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి, జమ్మి చెట్టు పూజలు చేశారు. సీఐ మహేందర్‌రెడ్డి పర్యవేక్షణలో దసరా వేడుకలను నిర్వహించారు. చిల్పూ రు మండల కేంద్రంతోపాటు పల్లగుట్ట, చిన్నపెండ్యాల, రాజవరం, నష్కల్, వంగాలపల్లి, కృష్ణాజిగూడెం, లింగంపల్లిలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నవీన్‌కుమార్ ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, ఉద్దెమారి రాజ్‌కుమార్, మారెపల్లి తిరుమలాకృష్ణామోహన్‌రెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య, కర్నెకంటి స్వప్నవెంకటటేశ్, అరూరి ప్రణీతా ప్రదీప్‌కుమార్, పుట్ట అంజలి దేవీరవీందర్‌రెడ్డి, ఎదు నూరి రవీందర్ పాల్గొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లోని చెరువు కట్టపై జరిగిన దసరా ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డప్పు కొట్టి ప్రజలను ఉత్సాహపర్చారు. అనంతరం జమ్మిచెట్టుకు స్థానికులు పూజలు చేశారు. తాటికొండలో గొర్రెను బలిచ్చి దసరా వేడుకలు నిర్వహించారు. చాగల్, మీదికొండలో రావణాసుర వధ నిర్వహించారు. తాటికొండలో దళితులు, రజకులు, ముదిరాజులకు మధ్య జరిగిన ఘర్షణలో పలువురిపై కేసులు నమోదు చేశారు. జనగామ మండలంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. సిద్దెంకిలోని ఓ మహిళకు ఎల్లందకు చెందిన కొందరు యువకులు బైక్‌ను తగిలించడంతో ఘర్షణ జరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఇరు గ్రామాల సరిహద్దు వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.

అందరి ఆశీర్వాదంతో అభివృద్ధి : పల్లా

నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో జనగామను అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. వేడుకలు నిర్వహించే బతుకమ్మకుంటతోపాటు రంగప్పచెరువు సుందరీకరణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. చెడుపై మంచి విజయం సాధించాలనే సంకల్పంతో ప్రతి ఏటా అనవాయితీగా రావణవధ నిర్వహిస్తున్నారని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆదరణ ఉంటే జనగామను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

నర్మెటలో దసరా ఉత్సవాల్లో గ్రామస్తులు

ఇబ్రహీంపూర్‌లో దసరా వేడుకల్లో స్థానికులు

జనగామలో ఆయుధపూజలో డీసీపీ, ఏసీపీ

జఫర్‌గఢ్‌లో జమ్మి పూజ చేస్తున్న గ్రామస్తులు

పల్లగుట్టలో జమ్మి పూజలో స్థానికులు

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

డప్పుచప్పళ్లతో శోభాయాత్ర

భక్తిశ్రద్ధలతో చెరువుల్లో విగ్రహాల నిమజ్జనం

జనగామ, నర్మెట, జఫర్‌గఢ్‌లో అమ్మవారి విగ్రహాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

జనగామ, (నమస్తే తెలంగాణ), నర్మెట/దేవరుప్పుల/జఫర్‌గఢ్/పాలకుర్తి/ చిల్పూరు, అక్టోబర్ 13: జిల్లా కేంద్రంలోని 27 వార్డు పాత బీట్ బజార్‌లో దుర్గామాత నవరాత్రులు ఘనంగా జరిగాయి. ఆదివారం నిమజ్జనానికి వెళ్తున్న అమ్మవారికి భక్తులు పూజలు చేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, అయిత శ్రీకాంత్, సోమ హన్మంతరావు, గోవిందులో హియా, బుస్సా పాం డు, నందు బజాజ్, బచ్చు అశోక్, కందుకూరు శ్రీనివాస్, పోకల గోపి, మారం ప్రవీణ్, హరిప్రసాద్ లోహియా, లఖన్ లోహియా పాల్గొన్నారు. మరోవైపు నర్మెట మండల కేంద్రంతో పాటు మచ్చుపహాడ్, వెల్దండ, హన్మంతాపూర్ గ్రామాల్లో దేవీనవరాత్రులు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. దేవరుప్పుల మండలం కడవెండి సంస్కార్ యూత్ నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని పూజలు చేశారు. యూత్ సభ్యులు కంభంపాటి అనిల్ కుమార్. ఉత్తెపు రవి, భానుచందర్, పన్నీరు శివ, లింగాల ప్రణీత్, పవన్, ఉమేశ్, ఉత్తెపు రాజు, పడకంటి అంజనేయులు, పెద్ది అజయ్ పాల్గొన్నారు. అనంతరం దేవరుప్పుల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వేంకటేశ్వర్లు నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని శుభాకంక్షలు తెలిపారు. జఫర్‌గఢ్ మండల కేంద్రంతోపాటు కూనూరులో ద్రుర్గామాత నిమజ్జన వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు ఎల్లంభట్ల శశిధర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేసిన అనంతరం చెరువులో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పార్వతి అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. అమ్మవారి లడ్డును మామిడాల సాహితి–ప్రశాంత్‌రెడ్డి దంపతులు లక్కీడ్రాలో దక్కించుకున్నారు. హనుమాన్ ఆలయంలో లడ్డూను దారం సతీశ్‌సౌజన్య దంపతులు దక్కించుకున్నారని ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రవీణ్, సభ్యులు తాళ్లపల్లి ప్రసాద్, గణేశ్, పల్లె భరత్, పూజారి అక్షయ్, శాగ వేణు, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

డాక్టరేట్ సాధించిన హనుమాజీకి సత్కారం

దేవరుప్పుల, అక్టోబర్ 13 : మండలంలోని సీతారాంపురానికి చెందిన కాంటారి హనుమాజీ ఇటీవల డబుల్ డాక్టరేట్ సాధించగా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. విద్యాధికుడైన కాంటారి హనుమాజీ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్ఓడీగా పనిచేస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనను ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించి మెమొంటో అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య మాట్లాడుతూ ట్రస్ట్ నేతృత్వంలో లైబ్రరీ ఏర్పాటు చేసి యువకులకు క్రీడాసామగ్రి అందించి మౌళి వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీశ్, కోశాధికారి ఆవుల రాజు, మీడియా కార్యదర్శి బాషిపాక సుధాకర్, సభ్యులు దొడ్డి రమేశ్, పుప్పాల సోమేశ్వర్, పోరండ్ల మహేందర్, బస్వ నాగరాజు పాల్గొన్నారు

భక్త మార్కండేయ ఆలయానికి దాతల విరాళం

చిల్పూరు,అక్టోబర్ 13 : మండలంలోని చిన్నపెండ్యాలలో నిర్మిస్తున్న భక్త మార్కండేయస్వామి ఆలయంతోపాటు బ్రహ్మోత్సవాలకు శ్రీపతిపల్లి మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషామనోజ్‌రెడ్డి ఆదివారం రూ.10,016 విరాళం ఇచ్చారు. చిన్నపెండ్యాలకు చెందిన పేరాల పెద్ద కుమారస్వామిరమ దంపతులు రూ.11,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరాల రాజమౌళి, బత్తుల రాజన్‌బాబు, పేరాల చంద్రమౌళి, మంద రాజమౌళి, వలపదాసు రాంబాబు, మంద రాజు, కనుకుంట్ల నారాయణ పాల్గొన్నారు.

గుండెపోటుతో వాటర్‌మెన్ మృతి

రఘునాథపల్లి అక్టోబర్ 13: గుండెపోటుతో వాటర్‌మెన్ మృతి చెందిన ఘటన మండలంలోని కోమల్లలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి కొన్నేళ్లుగా వాటర్ మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు జనగామలోని దవాఖానకు తరలిస్తుండగా కృష్ణమూర్తి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. మృతుడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

దాడి కేసులో పలువురిపై కేసు నమోదు

బచ్చన్నపేట, అక్టోబర్ 13 : దాడి ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హమీద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అలీంపూర్‌కు చెందిన చెంచు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుర్గామాత విగ్రహ నిమజ్జనం సందర్భంగా బచ్చన్నపేటకు చెందిన మ్యాక మహేశ్, ఆలీంపూర్‌కు చెందిన పొన్న రాకేశ్‌తో పాటు మరి కొంతమంది గ్రామ యువకులపై దాడి చేశారు. దీంతో రాగీరు రమేశ్‌కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫ